మరపురాని మహానేత

- పేదల హృదయాల్లో నిలిచిన నాయకుడు
- అభివృద్ధికి దిక్సూచి
- ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి
- వైఎస్సార్‌కు ఘన నివాళి

ఆమనగల్లు: ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదల హృదయాల్లో చిరస్థాయిగా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ నిలిచారని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. ఆయన అభివృద్ధికి దిక్సూచి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, పావలా వడ్డీకే రుణాలు, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా, ఉపాధ్యక్షుడు ఖలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, నాయకులు కొండల్‌రెడ్డి, కృష్ణనాయక్, శ్రీశైలం, రాఘవేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హరిలాల్‌నాయక్, వెంకట్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మైసయ్య, శేఖర్, రమేశ్, వెంకటరత్నం, శ్రీను, కృష్ణయ్యగౌడ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వంశీచంద్‌రెడ్డి



మాడ్గుల: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాఘవేందర్‌రెడ్డి



మంచాల: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు



నక్కర్తమేడిపల్లి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

62వ రోజుకు చేరుకున్న దీక్ష

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ నాయకుడు రేణురెడ్డి డిమాండ్ చేశారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష 62వ రోజుకు చేరుకుంది. శనివారం మహిళా సంఘాల సభ్యులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా రేణురెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు చెన్నయ్య, పవన్, జంగయ్య, ఖాజా, రాజు, మల్లయ్య, మోహన్, సాయిరాం, శోభన్, చంద్రయ్య, కృష్ణయ్య, దామోదర్, డేవిడ్, చెన్నయ్య, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సహాయం

యాచారం: ఓ యువతి వివాహానికి బీఎస్‌ఆర్ ట్రస్ట్ చేయూత నందించింది. శనివారం నందివనపర్తి గ్రామానికి చెందిన సురేశ్ సోదరి లక్ష్మి వివాహానికి ట్రస్ట్ చైర్మన్ శేఖర్‌రెడ్డి రూ. 15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు శంకర్, గ్రామస్తులు శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు పోచమ్మ బోనాలు



పోచమ్మ అమ్మవారు

ఇబ్రహీంపట్నం: పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఆదివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్నారు. బోనాల సందర్భంగా ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలతో అందంగా అలకరించారు. సాయంత్రం మహిళలు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ తదితరులు

తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలకు తాగునీటిని సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని 22వ వార్డు కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని కాలనీలకు తాగునీరు పైప్‌లైన్ పనులకు స్థానిక కౌన్సిలర్ ఐలయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ, ఉదయశ్రీ, జలమండలి మేనేజర్ వినయ్‌తో పాటు పలు కాలనీల అధ్యక్షులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గోలి శ్రీనివాస్‌రెడ్డికి సత్కారం



శ్రీనివాస్‌రెడ్డిని సత్కరిస్తున్న శంకర్ తదితరులు

ఆమనగల్లు: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లో ఆయనను జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శంకర్, మాడ్గుల మండల సంఘం అధ్యక్షుడు సత్యానారాయణగౌడ్, తలకొండపల్లి మండల సంఘం అధ్యక్షుడు మల్లేశ్ ఘనంగా సత్కరించారు.

పాఠశాల పరిసరాలు శుభ్రం చేసిన పోలీసులు



ఉన్నత పాఠశాలలో చెట్ల తొలగింపు పనులను పరిశీలిస్తున్న ఎస్‌ఐ

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరిసరాలను శనివారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఆమనగల్లు ఎస్‌ఐ బాల్‌రాం, సిబ్బంది శుభ్రం చేశారు. అంతకుముందు పాఠశాలలో పెరిగిన చెట్లను జేసీబీతో తొలగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ , పీఈటీ సుశీల తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

కడ్తాల్: కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకుడు జంగయ్యను పరామర్శించారు. ఆయనకు వైద్య ఖర్చులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, ఎంపీటీసీ రాములుగౌడ్ తదితరులు ఉన్నారు.

డిమాండ్లను నెరవేర్చాలి

ఆమనగల్లు: సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి సాయి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆమనగల్లు ఎమ్మార్పీ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు సహాయ నిరాకరణ చేస్తున్నట్లు ఎంఈఓకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం పెంచాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు: మాడ్గుల మండలం నల్లచెరువు గ్రామానికి చెందిన కొండల్ అనే వ్యక్తికి సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ. 55 వేలు మంజూరయ్యాయి. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమంలో బాధితుడికి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలో..

కడ్తాల్: మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన పెంటాజీ రూ.50 వేల ఎల్‌ఓసీ, మాడ్గుల్ మండలం నల్లచెరువుకు చెందిన కొండల్‌కు రూ.50 వేలు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. శనివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, ఎంపీటీసీ గోపాల్ తదితరులు ఉన్నారు.

ఓటు నమోదుపై ఇంటింటి సర్వే



బీఎల్‌ఓ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీఓ

ఆర్డీఓ అనంత్‌రెడ్డి

యాచారం: 18 ఏళ్లు నిండిన యువతి, యువకుల ఓటు నమోదుపై ఇంటింటి సర్వే చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్‌రెడ్డి సూచించారు. యాచారం గ్రామంలో బీఎల్‌ఓ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి ఓటు నమోదు, సవరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ వేలకట్టలేనిదన్నారు. ఓటర్ జాబితాలో పేర్ల తప్పులు, ఇంటి పేర్ల సవరణలపై వినతులు స్వీకరించి వెంటనే సరిచేయాలని సూచించారు. ఓటు నమోదులో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు భాగాస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, యాచారం గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య ఉన్నారు.

ఓటు నమోదు చేసుకోండి

తుర్కయంజాల్: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. ఓటు నమోదు, అభ్యంతరాల స్వీకరణపై అన్ని వార్డు కార్యాలయాల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్‌ను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డు కార్యాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలి

జెడ్పీటీసీ దశరథ్

ఆమనగల్లు: ప్రతి విద్యార్థి ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని తలకొండపల్లి జెడ్పీటీసీ దశరథ్ సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో హైస్కూల్‌లో శనివారం కరాటే మాస్టర్ సోను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరాటే తరగతులను జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటాపాటల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, రాంనుంతల సర్పంచ్ శ్రీనునాయక్, కోనాపూర్ ఎంపీటీసీ సరిత తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న బొడ్రాయి (నాభిశిల), పోతలింగన్న స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 5వ తేదీ వరకు నిర్వహించే ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం గణపతి పూజ, ప్రతిష్ఠ మహాసంకల్పం, అంకురార్పణ, పుణ్యాహవాచనం, సప్తమాతృక పూజ, పంచగవ్య ప్రాచనం, యాగశాల ప్రవేశం, నవగ్రహ, యోగిని, వాస్తు, క్షేత్రపాలక సర్వతోభద్ర మండప ఆవాహనం, అగ్నిప్రతిష్ఠ, జలాధివాసము, మూలమంత్ర హవనం, షోడోశపచార పూజలు, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆవాహిత దేవత పూజలు, గ్రామ ప్రజలచేత అభిషేకం, చండిసప్త శతీ మరియు రుద్ర హవనం, పుష్పధాన్య, శయ్యాధివాసము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం జరిగిన హోమం కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, విద్యావిజయేందర్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దండెం నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్లు తదితరులు

పోషకాహారం తప్పనిసరి

సీడీపీఓ శాంతిశ్రీ

మంచాల: ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే కచ్చితంగా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ శాంతి శ్రీ అన్నారు. శనివారం మంచాల మండలంలోని చీదేడ్ గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణులు, బాలింతలు పోషకాలు అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. అలాగే చిరు ధాన్యాలను కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీదేడ్ సర్పంచ్ రమాకాంత్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాంతిశ్రీ

తెలంగాణ మహాత్ముడు సీఎం కేసీఆర్

- క్రీడలతో పాటు విద్యలో రాణించాలి
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు ప్రారంభం

తలకొండపల్లి: క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. శనివారం తలకొండపల్లి ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడల్లో భాగంగా ఎంఈఓ సర్దార్‌నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మహాత్మాగాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని తెచ్చారని గుర్తుచేశారు. పోరాడి రాష్ట్రాన్ని సాధించి తెలంగాణకు సీఎం కేసీఆర్ మహాత్ముడయ్యారని కొనియాడారు. విద్యాలయాలు ఆధునిక ఆలయాలని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జడ్పీటీసీ వెంకటేశ్ అన్నారు. ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ క్రీడల్లో 13 పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాసురెడ్డి, ఎంఈఓ సర్దార్‌నాయక్, ఎంపీడీఓ శ్రీకాంత్, తహసీల్దార్ రంగారెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ నర్సింహ, మాజీఎంపీపీ శ్రీనివాసుయాదవ్, సర్పంచ్ లలిత తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తదితరులు

చదువుతోనే భవిష్యత్తు

తలకొండపల్లి: ఉన్నత చదువుతో భవిష్యత్తుతో పాటు సమాజంలో గౌరవం పెరుగుతుందని లైన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ అధ్యక్షుడు బుచ్చన్న అన్నారు. లైన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ ఆధ్వర్యంలో ఖానాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో వాటర్ ట్యాంక్‌ను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్, స్కూల్ కమిటీ చైర్మన్ జగన్, చిత్తరంజన్ దాస్, శారద, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న గోవర్ధన్ తదితరులు

కడ్తాల్: ఇతర జిల్లాల నుంచి రంగారెడ్డి జిల్లాకు అక్ర మ బదిలీలు చేయొద్దని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ నివారం మండలంలోని ఉన్నత పాఠశాలల్లో, ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్‌లలో వివక్ష లేకుండా జాబితాను సిద్ధం చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో పీఈటీ, జూనియర్ అసిస్టెంట్, డ్రాయింగ్ మాస్టర్, క్రాఫ్ట్ టీచర్, అటెండర్లను నియమించాలన్నారు. నూతన పీఆర్సీలో హెచ్‌ఆర్‌ఏ పరిధిని 25 కిలోమీటర్లకు పెంచాలన్నారు. సీపీఎస్ ఉపాధ్యాయులకు ఓపీఎస్ వెంటనే పునరుద్ధరించాలని కోరా రు. మండల పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి పద్మావతమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుగుణ, కిషన్‌నాయ క్, ధనంజయ్‌గౌడ్, విజయమ్మ, అరుణ తదితరులు ఉన్నారు.

వేతనాల పెంపుపై వీఓఏల హర్షం



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న వీఓఏలు

ఇబ్రహీంపట్నం: గౌరవ వేతనం పెంచినందుకు ప్రభుత్వానికి వీఓఏలు(గ్రామ సంఘం సహాయకులు) కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి శాలువ కప్పి సన్మానించారు. గ్రామ సంఘం నుంచి 2 వేలు, రూ. 3,900 ప్రభుత్వ నుంచి విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్‌లకు గౌరవ వేతనంగా ఇచ్చేవారు. ఇప్పుడు గ్రామ సంఘం నుంచి 3 వేలు, ప్రభుత్వ పరంగా ఐదు వేలు చెల్లించాలని కేసీఆర్ ఆదేశించారు. సీఎం నిర్ణయంతో వీఓఏలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గిన్నిస్ బుక్‌లో జాహెదా బేగంకు చోటు

హయత్‌నగర్: హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధిపతి డాక్టర్ జాహెదా బేగం ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. తమిళనాడులోని ఈఎస్‌ఎన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పదిమంది రచయితలు కలిసి 200 ఆర్టికల్స్‌తో పది లక్షల ఒక వంద పేజీలతో 'షీ ఫర్ హర్ సెల్ఫ్' అనే ప్రపంచంలోనే అతి పెద్ద గ్రంథాన్ని రూపొందించారు. ఈ గ్రంథానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కింది. గత నెల 27న తమిళనాడు చెన్నైలోని తురియా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును అందుకున్నారు. అవార్డును అందుకున్న జాహెదా బేగంను శనివారం కళాశాల డైరెక్టర్‌లు యాదగిరి, రాజేంద్రసింగ్‌లతో పాటు కళాశాల ప్రిన్సిపల్ జ్యోత్స్న అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు ఇంతియాజుద్దీన్ ఫారూఖీ తదితరులు పాల్గొన్నారు.



జాహెదా బేగంను అభినందిస్తున్న అధ్యాపకులు

మల్‌రెడ్డి రంగారెడ్డిని విమర్శిస్తే సహించం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ నాయకులు

మంచాల: మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై వ్యక్తి గత విమర్శిస్తే సహించమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ మహిపాల్, మదుసూధన్‌రెడ్డి హెచ్చరించారు. మల్‌రెడ్డి రంగారెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న ఆయనపై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. శనివారం మంచాలలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అవినీతి, అక్రమాలను పాల్పడుతున్నారని ఆరోపించారు. దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన రైతుల భూములను లాక్కోవాలనే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. లోయపల్లి, బండలేమూర్, ఆరుట్ల, అంబోత్ తండా, సత్తి తండా గ్రామాలకు చెందిన రైతుల భూములను కంపెనీల పేరుతో కబ్జాలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని ఈ ప్రాంతంలో లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు దాసు, వాజీద్, సత్తయ్య, గణేశ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విజయం ఖాయం

- అభివృద్ధి పథకాలే పార్టీకి రక్ష
- కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఈ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం కడ్తాల్‌లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. పార్టీ ఆదరణను చూసి ఓర్వలేక, కాంగ్రెస్, బీజేపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఆ పార్టీల నాయకులఉ ఎన్ని జిమ్మికులు చేసినా వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు, రాష్ట్రంలో విజయం సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, సర్పంచ్‌లు లక్ష్మి నర్సింహారెడ్డి, కృష్ణయాదవ్, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్